అనిన్ని సైనికులు కొండ మీద బహుమంది సైన్యము పూర్తిగ చచ్చినందున పల్లెలపాడు అనిన్ని పన్నెమం
అర్ధకొండ మీద గొప్ప సైన్యము ఉత్పత్తి అయి యుద్ధము చేసి అనేక గొల్లలు హతము చేయబడినందున
తాళ్ళపాడు అనిన్ని ఉత్తరమున సైన్యము చేతను క్షీరాలు కురిసిన స్థలము గనుక పాలగుండం అనిన్ని పేరిక
ఆయెను. ఈ ప్రకారము సమస్త సైన్యాన్ని హతము చేసినందున రాజులకు ఇంతు వేసంత తామసం
వచ్చి మిక్కిలిన సైన్యము తోకూడా యుక్తముగా జమదగ్ని మునీశ్వరుని ఆశ్రమము మీద పడి
జమదగ్నిని హతుం జేసెను. ఆ తరువాత పరశురాముని వారు తన తల్లి అయిన రేణుక
వల్లనుంచి యీ వర్తమానము విని యీ దుర్మార్గ కార్తవీర్యార్జునుని వంశము రాజులు
వెదకులుకొని పృథ్విపై రాజుల యిరువైయొక్కమారు వెదకి చంపి వారి శిరస్సులు పితృదేవతల్కు
4 సోపానము కట్టించి ఆ రక్తము చేత తర్పణము చేసి ఆ పాప పరిహారార్థము తమ తండ్రి ప్రతిష్ఠించిన
సురభేశ్వర మహాస్థలానకు పూర్వభాగమందు సామీపాన దేవాలయము కట్టించి ప్రతిష్ఠ
చేసి ...శ్వరుడని నామధేయము చేసినందున పాపవినాశనము అయెనని జనవార్త వలె.

తత్ప్రభృతి జమదగ్ని ఆశ్రమమున్ను సురభి ప్రతాపేశ్వరుడున్ను వృషభయ యీశ్వర స్థానాలు అయెను
గనుక సురభేశ్వరము అనే నామధేయము జనవార్త ఆయెను. ఇది శ్రీశైలపురాణమందున్ను ఆ
భూకైలాసమయిన శ్రీశైల దక్షిణానకు వృషద్వారమని ప్రసిద్ధముగా చెప్పబడ్డది. ఈ స్థలానకు
ఉత్తరసమీపాన నైరృత్యండే కొండ మీద సురభి వల్లనుంచి ఉత్పత్తి అయిన యటువంటి యుద్ధము
చేసేటప్పుడు వారికి క్షుత్పిపాసలు నివారణం చేసే నిమిత్తము తానున్ను ఒక ధారగా పాలు
కురిసిన స్థలమవున్నది అది ధారాపాతముగా నింతవరకు గుండము యేర్పడినందున దానికి పాల
గుండము అనే పేరు జనవార్త అయినది. సదరు సురభేశ్వర స్థలానకు పూర్వము సమీపాన
నేతిప్ప మీద పాపరేళ్ళ విస్తారముగా పేరుతున్నందున దానికి పాపరేళ్ళ తిప్ప అనే నామధేయం
అయినది. దీనికి ఈశాన్యము అర్ధకొండ మీద తిప్ప మీద కెరుదు రాగెల తోటలు విస్తారము

గా వున్నందున దానికి తేటులతిప్ప అనే జనపదము అయినది. దానికి ఆగ్నేయమున వేరొక వానను తిప్పమీదను నక్కలు విస్తారముగా నివాసము వున్నందున దానికి నక్కలతిప్ప అనే నామధేయము జనపదము అయినది. దానికి పూర్వము ఆగ్నేయమున సుమారు అర్ధక్రోసుం పైన విశ్వామిత్రుడు వశిష్ఠుల వారితో క్రోధించి ఆ పర్వత మధ్యమమందు తపస్సు చేసుకునేటందుకు యత్నము చేసి నిత్యనైమిత్తిక స్నానపానాదులకు యోగ్యత ఏమేలాగున వుండు కాగలందులకు తన మహాత్మ్యం చేత కాంచము చెరువు వనె యేర్పాటు చేసి ఏదు వాగు వుదకము వుండగలందులకు గంగను ప్రార్థన చేసి నంతలో గంగ ప్రత్యక్షమయి యేమి కావలెనని అడుగగా యీ చెరువులో సమృద్ధిగా యుండ బడమండగా నీవు ప్రత్యక్షము గావుండ వలెనని వేడగా ఆదే ప్రకారము వుదకము సమృద్ధిగా వుండేలాగున వరము యిచ్చినందున వుదకము సమృద్ధి అయివుంటూ ఆ కొండ పోటం తటాకంలో ఎంతకు గంగ గణికి ప్రత్యక్షము చేత సమస్త జనులకు దృశ్యము అవుతూ వున్నందున
5 కోర్కె కొండ అనే నామధేయము జనపదము ఆయెను. ఆ మీదట విశ్వామిత్రుడు విశ్వేశ్వరుని కూర్చి తపస్సు చేసినంతలో ఆతడు ప్రత్యక్షమయి యేమని యడుగగా నాకు నివాసము చేసుకొని తపస్సు చేసుకొనేటందుకు యుక్తముగా స్థలము కావలెనని చెప్పగా అప్పుడు ఆతడు పర్వతాంతరమందు గృహము యెక్కు స్థలముగా ..... యీ స్థలములో ఈశ్వరుని ధ్యానించమనిన ... తపోపాసనపరుడై వుండి ఆక్కడ ఐదు లింగాలు ప్రతిష్ఠ చేసినగనుక ఆది పంచలింగ క్షేత్రమని శ్రీశైలపురాణమందు చెప్పబడ్డది. దానికి పశ్చిమము ఆరకోసు దూరమున గౌతమమహామునిని ఆశ్రమము చేసుక తపస్సు చేసియుంటూ వున్నందున దానికి గౌతమాశ్రమం అని జనపదము అయినది. తదనంతరము యుధిష్ఠిర శకేవుండు జనమేజయుడు ప్రజాపరిపాలనము చేస్తూ వుండే సర్పయాగము ... కునివల్ల సంభవించ్చియాగ సమాప్తము అయిన తరువాత నువారియాజ్ఞ ప్రకారము బ్రాహ్మ సంబారము వచ్చి వుండే స్థలాలు

సేవించుకొంటూ వచ్చి శ్రీశైల పర్వతానకు వచ్చి మల్లేశ్వర స్వామి వారి దర్శనము చేసుకొని ఆ మహా
స్థలానకు వృషద్వారమయిన యీ వంటి సురభేశ్వర స్థలానకు వచ్చి అక్కడ ఆ స్థలము
మహాత్మ్య యావత్తు విమర్శించి యిది మహాస్థలము అని తెలిసి అక్కడ కొంత లింగ ప్రతిష్ఠ చేసి
అక్కడనుంచి సదరు వ్రాసిన సురభి తరువులు బడ్డ స్థలానకు వచ్చి అక్కడ గండికోన దొత్తారము
నర్వ అయినటువంటి స్థలము ... అక్కడ విష్ణుప్రతిష్ఠ చేయవలెనని ప్రయత్నము చేసి మాధ
వస్వామి అనే పేరు పెట్టించి దేవాలయము కట్టించి పశ్చిమ ముఖముగా ద్వారము పెట్టి కట్టించి అక్కడ
గ్రామనిర్మాణము చేయించి సురభి మహాత్మ్యము వల్లనున్ను అనే నామ భాగాలు తెలిసి ఆగ్రా
మమునకు తరువుల్ల అనే నామధేయము జనపాఠము అయెను. ఈ ప్రకారము గ్రామనిర్మా
ణము చేసిన తరువాతను రాజుకి ముట్టూరి కైవాద్య నిర్ణయము చేసిన వివరము. పూర్వానకు
అర్ధక్రోసు మీద పంచభైరవక్షేత్రము అయిన నవిమికొండ దక్షిణానికి కోసున్నర మీద....
దక్షిణభాగమందు వుండిన నక్కలవాగు పశ్చిమానకు యినిమి కోసుల మీద నెమలి
గండి రంగస్వామి పశ్చిమముగా వుండిన పెదకొండకు వుత్తరము అర్ధకోసు మీద మోక్షకొండ
అయినా లుగుపాడులు బాగా వుండి భూమి.. అగ్రహారముగా శ్రీ తుర్నాల లక్ష్మీ మాధవస్వామి
వారికి సమర్పణ చేయడము అయినది. ఆ స్థలానకు పశ్చిమభాగమందు సమీపాన నే
శివాలయము కట్టించి శివప్రతిష్ఠ చేయించి.. భీమేశ్వరుడనే నామధేయము యేర్పరచి
శివకేశవులకు యిద్దరికి నిత్యనైవేద్య దీపారాధనలకున్ను అంబ... వుత్సవ పక్షోత్సవ
మాసోత్సవ.. పల్లకోత్సవ మాలికోత్సవ దీపికోత్సవ రథోత్సవాది మహోత్సవము
లున్ను అంగరంగ వైభవాలకున్ను నడువగలట్లు సమస్తము గాను మొతరరు చేసి స్వస్తి
వాచనము మొదలైనటువంటి వారికి బ్రాహ్మణులకు వృత్తుల నేర్పరచిరి. [illegible] విక్రమ
నకేము వానా విక్రమార్కుడు సంచారము వచ్చి మల్లికార్జునుని దర్శనము చేసుకొని సురభేశ్వ

రానికి వచ్చి యిక్కడ సదరు గోపాలస్వామి దేవాలయానకు పశ్చిమ భాగమందు వుండి తాను
చేసిన ఛేతాళుని గూర్చి ప్రసన్నురాగా చేసి ప్రసన్నము చేసుకొని యిక్కడ ప్రసన్న వెంకటేశ్వరుల దే
వాలయము కట్టించి ప్రసన్నవెంకటేశ్వర్లు అనే నామధేయము యేర్పరచి వారికి రంగరంగ వైభ
వాలు సదరు తోళ్లపాడు అనే స్థలమందు కొంత.... రాజులు కండ్రిక యేర్పరచి సమర్పణ చేసి
నారు. తదనంతరము శాలివాహన శకవరుషంబులు ౧౭౧౭ శ్రీ మన్మహామండలేశ్వర అప్రతిమమల్ల
కేందవోలు గోపాలరాజు గారు ప్రభుత్వము చేస్తూవుండగా వారి తాలూకు నందిలకృష్ణమరా
జుగారు వచ్చి ఆస్థలమందు గ్రామము కట్టించి స్వామివారికి నిత్య నైవేద్య దీపారా
ధనము నడిపిస్తూవుండిరి. తదనంతరము కృష్ణమరాజుగారి కుమారుడు వెంకటప్పరామ
రాజుగారు ప్రవర్తనము చేస్తూ తండ్రిగారు చేసిన మర్యాద బొప్పునను నడిపించినారు. ఈ
ప్రకారము కొన్ని దినములు జరిగినపిమ్మట ఆనెగొంది రాజులు ప్రభుత్వము యయినవెనుక
శాలివాహన శకవరుషంబులు.... యగునేటి శుక్ల సంవత్సరము ప్రౌఢదేవరాయలు
వారు రాజ్యము చేస్తూ వున్నప్పుడు తాలూకె బడగంటి శామరాజు కల్లెపెనుగొండ తాలూకు
శిస్థలు మల్లికార్జునయ్య అనే ఆయన స్వామివారి దర్శనము చేసుక ప్రదక్షిణపూర్వకముగా పూర్వ
ద్వారమయిన త్రిపురాంతకస్వామి వారి దర్శనము చేసుకొని యిక్కడనుంచి దక్షిణ ద్వారమయిన
సిద్ధవటేశ్వరస్వామి వారి దర్శనము చేసుకొని ఉపద్వారమయిన సురభేశ్వరస్వామి దర్శనార్ధము
సురభేశ్వర స్థలానకు సురభేశ్వర స్వామి వారి దర్శనము చేసుక సం... మహాజాగ్రత స్థలమని పెద్దల
వల్లనుంచి విని యీబడ కొండలపై కొన్ని దినములు నివాసము చేసుక వుండి యిక్కడనుండి
దేశము వెళ్లనికి పోవ దాక్కు... ద్వదాల తత సందర్భము చేత బిన్నవాండ్ల నక్కడ నిలిపి తాను ఆనె
గొందికి పోయి యిక్కడ్ను రాజ్యపు ప్రధాని యయిన బిక్కనదియుల వారి నాశ్రయించి వారి దయ...
వలన స్థానోత్తరము చెప్పికొనిన తరువాత సురభేశ్వర స్థలము పంటబైరవక్షేత్రము జనమే

జయప్రతిష్ఠ అయినటువంటి మాధవస్వామి భీమేశ్వరస్వామి ప్రసన్నవెంకటేశ్వర్లు... మొదలయిన
దేవాలయాలు గండికోటనదితీరము మహాక్షేత్రము పూర్వము నాటి అయినటువంటి ఆ...
అనే గ్రామము సర్వాగ్రహారముగా నదుస్తూ వుండి యీమధ్య ఖిలపడిపోయిన విక్రా... ఆగ్రామము
తమరు అభిమానించి శ్రోత్రియముగాను... మాస్వాధీనము చేస్తే ఆ స్థలాలు యథాప్రకారము
గా తమరు పునరుద్ధారము చేస్తాము అని యీ ప్రకారముగా చెప్పగా అంతట అభిమానించి రాయల
వారి దర్శనము చేయించి మిట్టలయిరువై వరహాలకు శ్రోత్రియముగాని షర్తు చేసి అప్పటి భాగ్య
స్వామ్యాలతో... దయచేయించి అగనుక శలవు తీసుకొని ఆగ్రామానకు వచ్చి తదారభ్య సర్కారులు
శ్రోత్రియ ప్రకారము వల్లనుంచి దేవతాస్థలాలు అన్నిటికి యథావిధి పూర్వోకముగా మహోత్స
వాలు మొదలయ్యినవి చక్కగా జరిపి శ్రోత్రియము అనుభవిస్తూ వుండి మజూరాలు మర్యగబ
నవివరము. అష్టభాగస్వామ్యము తమదేగనుక అప్పుడు ఆయమెరగాండ్లను మెత్తరబిపోవి బస్తీ
గ్రామానకు ముందర బస్తీగ్రామాలు కట్టవలసినదిలుకూడా చతురస్రము వుద్యోగా
అంతటికి బాధ్యులుగా నిశ్చయము చేసినారు గనుక గ్రామానకు దక్షిణము క్రోసు మీద
గొతమాశ్రము స్థలమందు పశ్చిమానను పూర్వదేశాన్నుంచి మొదట కాపులు వచ్చి
సదరు మల్లికార్జునపురం ప్రకారము ఒక్కడ గ్రామము కట్టినందున గొ...ము అనే నామ
ధేయము జనము పొడికె అయినది. గ్రామానకు అర్ధకోసు మీద పశ్చిమమునుంచి కొందరు
కాపులు వచ్చి మల్లికార్జున ప్రశయ్య ప్రకారము గ్రామము కట్టినందున సదరు పా...శ్వరు
ని దేవాలయానకు దక్షిణభాగమందు గుండ్లకమ్మ.. యమత్ర.. రంగా వున్నందున దానికి
వంగయ్యకాలను అని నామధేయము అయివుండెను. సదరు వంగయ్యకాలను సమీపాన
8 గ్రామము కట్టించినందున దానికి వంగలపాడు అనే నామధేయము జనపాఠము ఆయెను.
గ్రామానికి పశ్చిమము క్రోసు మీద పూర్వము తోళ్లపాడు అనే గ్రామము కలదు. పశ్చిమము

కందనూలు సీమనుంచి కొందరు కాపులు వచ్చి మల్లికార్జున శెలవు మీద గ్రామము కట్టిం
చినందున ఆగ్రామానకు బోళ్లపాడు అనే నామధేయము జనపాత్రము అయినది. యీప్రకారం
వాళ్లు గ్రామాలు నిరూపణము చేసి దేవతాస్థలాలుకు నిత్యనైవేద్య అఖండదీపారాధన మ
హోత్సవాలున్ను సురభేశ్వర మన్నాకు ఉత్సవాలున్ను చేయిస్తూ వుండిరి. తదనంతరము కొన్నిదిన
ములకు శ్రీరంగన్నపో గ్రామ వేశ్వర ఆదిరాయ ప్రధ్యాన విభాసిత ప్రభు రాయరగండ మూరు
రాయ.. త్తరాయరగండ పూర్వపశ్చిమ దక్షిణోత్తర సముద్రాధీశ్వరులయిన శ్రీవీర బుక్కరా
యలవారి ప్రభుత్వములో వారికి సర్వప్రధానియైన అక్కన వొడయులవారు వుదయగిరి దుర్గము
...పాలిస్తూ వుండి శ్రీశైలపు దక్షిణార్ధము వచ్చి వృష ద్వారము అయిన యీ.. జమదగ్ని ఆశ్ర
మస్థానాన పాపవినాశేశ్వర స్వామి వారి దర్శనము చేసుకొని వారి రంగరంగ వైభవాలకు
సదరు బంగలవీడు అనే మజురా గ్రామము సమర్పణ చేసినారు. శాలివాహన శకవర్షంబులు
౧౨౭౮లో యీందుకు పాపవినాశేశ్వరుని దేవాలయములో దక్షిణ భాగమందు శాసనము
చేయించినారు.. తదనంతరము మల్లికార్జునప్ప కుమారుడు పెదమల్లప్ప అనే సమా
రము విని అక్కన వొడయుల వారి వొద్దకుపోయి మాశోత్రియ గ్రామములో మజరా యీరు
పాపవినాశేశ్వర స్వామివారికి అగ్రహారము చేయడానకు యేమి సబబు? స్వామివారికి
మేము పూజా పునస్కారాలు నడిపిస్తూనే వున్నాము కాబట్టి గ్రామము మాకు సెలవు యీ
యుమని అడుగగా అందుకు వారి మనస్సుకు అసమ్మతము వచ్చి యీ గ్రామము మీకు శ్రోత్రియం
చెడిపడానికి యేమి నిమిత్తము? అష్టభోగ స్వామ్యము యీకరణీకము స్వామ్యము పూ
త్రము మీకు యిస్తూ వున్నాము అనుభవించుకొని యుండుమని దేవస్థలాలుకు మాధవ
స్వామికిన్ని మిట్టలరం వరదాలు భీమేశ్వర స్వామికి ... గోపాల స్వామికి..... వెంకటేశ్వర్లు
... యీప్రకారము ... కొంతపొలము... సమస్త మెత్తము కరిణీకము మొకరరు చేసి

కొంతకాలము సర్వమాన్యముగాయిచ్చి గ్రామము సర్కారు జప్తి చేస్తూపోయిరి. తదనంత
రము గ్రామానకు ఆయమెర గాండ్లు అనే మొకరరు చేసి కొంతకాలము మాత్రము అనుభవిం
చుకుంటూ వుండిరి. తదనంతరము అచ్యుతదేవరాయలవారి ప్రభుత్వములో పండరు
కావిభట్లగారి కుమారుడు నాగప్పగారు వ్యవహారము చేసేటప్పుడు సదరు తుమ్మళ
గ్రామానకు పశ్చిమభాగమందు కోసెడుమీద వుండే కొల్లపాడు సురభేశ్వరస్వామివారికి
అంగరంగ వైభవాలకు సమర్పణ చేసినారు. ఇందుకు సురభేశ్వర స్వామివారి దేవాలయము
ముందర శాసనము వున్నది. సదరు ప్రభుత్వములోనే గ్రామానకు యీశాన్యభాగమందు
వుండే... తిప్పమీద సదరు నాగప్పగారి మేనమామ భటరు నరసింహశాస్త్రుల్లువారు
నృసింహస్వామి దేవాలయము కట్టించి నైవేద్య దీపారాధన... మిటలు నడిపించుతూ వచ్చి
9 నందున తదనంతరము నృసింహస్వామివారికి రాయలవారి ప్రభుత్వములో సదరు తుమ్మళ
స్థలానకు నైరుతి భాగమందు... పూర్వము పసుపులపాడు అనే స్థలమందు తూర్పుకొండ
....పాకనాటి కాపు అన్నలబొమ్మిరెడ్డి హనుమారెడ్డి అనేవాడు సదరు మల్లప్పమండొప్పరు
షుడు పెదఅక్కన్నశ.ప, మీద గ్రామము కట్టించినందున వానికి పే.. నవల్లి అనే నామధేయము
జనపాత్రము ఆయెను. శాలివాహన శకము ౧.. ౨౮ సంవత్సరము లోను సదరు తుమ్మళ్లకు
యీశాన్యము కోసుమీదను పెద్దఅక్కన్నవారు అనం.. పల్లె కట్టించినందున ఆ గ్రామానకు
అనంతమ్మపల్లె అనే నామధేయము జనపాత్రము ఆయెను. సదరు ~~మాధవాపురపువారి~~
తుమ్మళ్లకు పూర్వము కోసుమీదను మాధవప్ప అనే ఆయన కోట వేయించి గ్రామము క
ట్టించినందున మాధవాపురము అనే నామధేయము జనపాత్రము ఆయెను. సదరు మాధ
వాపురము మాధవస్వామికి సమర్పణ చేయ తదనంతరము కృష్ణదేవరాయలవారి వద్ది
చెవరదరాజయ్య.. కట్టించేటప్పుడు వారిని శానబోగదార్ల హోతప్పలు వెంకటపతిగారు

అనే వాడు ఆమె అంతః కరణానవస్త్రేలాగున కొలువుకో వుండి మెప్పుకొని వారు యేమి కావ
లెనని అడుగగా వాడు తన పేరు శాశ్వతము గాను నిలిచేటట్టు చేయించుకుంటానని అడుగగా
వారు ఆ దే ప్రకారము నీకు కావలసిన పదార్థము తీసుకొని పోయి చేయించుకొమ్మని చెప్పి
నందున వాడు తన తప్పెట నిండా పదార్థము తీసుకొని పోయి పదరు యుర్కెళ్లకు వాయు
వ్యభాగమందు సమీపాన కుంట వేయించినంగా వానికి తప్పెట వాని కుంట అనే నామధేయం
జనపాత్రము ఆయెను. తదనంతరము గోలకొండ తానీషా వారి ప్రభుత్వము అయిన
కొన్ని దినములు జరిగిన పిమ్మట రాజవిడ్వడాల చేత.. మంనాదారి క్రింద చేయబడియు
నందున... అనంతపల్లికో చేరి అక్కడ కాపురము వుండి ఆయన... విచారించుకుంటు వున్నంత
లో మల్లప్ప లింగన్న అనే వారు యిద్దరు అన్నదమ్ములు కొమ్మాళ్లు మధ్యభాగము పరిపాలన
చేసుకో పల్లెయ్య అనే ఆయన.... పెదవెంగలరెడ్డి లింగన్న భాగము అర్ధానకు గోపవరము
....మజూరాలు పంచుకొని కేసు బాగ్వవహారము కూడా విచారించుకుంటూ వున్నంతలో
సరకారువారు కరణాలను పిల్పించి గ్రామము వర్తమానము యావత్తు దరియాప్తు చేసి
10 ఇస్తే మాయమని కవ్వలు బరవసాలు యిచ్చి పంపించిరి. ఆ ప్రకారము చేసి.. కుంటూవుండగా
యింతలో మల్లప్ప.... ఆయనకు మగసంతతి లేక వకే ఆడుబిడ్డ వుండి... అనే ఆయన
వ్యభాగము అన్నమన్న అనే ఆయనకు భాగము ని పరుష చేసి .. మిరాశి తానే అనుభవిం
చవలెనని ప్రయత్నము పడయింతలో... నిమిత్తము యేమి మిగా దృష్టము.. ధేనుగా ఆయన
స్థలము అయిన బదంగులు అనే గ్రామము మేలు తూవుండగా అందుకేను గాను బుగా పరా
దులు చేసి వ్యయ ప్రయాస పడి భార్య పిల్లల వుండేటందుకని భావు లేక తన గర్భవాస
మందు పుట్టిన అన్నదా... చే టందుకు వెక్క వుండి వుండగా ఆ... ఇమ్మంటాటూకు దేశాల
మంబినారు.... ఖ్యాల జాలాంపతి గారు 21 మన్నెము లో వుండి వుండగా వారి తావునకు

వచ్చి తమ పూర్వోత్తరము చెప్పుకొని యీ చిన్నదానికి ప్రయోజనము చేసి యున్నాను... ఇక
తెలుప వలసిన భారము యిది అని చెప్పుకున్నంతలో ప్రస్తుతము ప్రయోజనానికి యేమి కావ
లెనని అడిగితే యేభై వరహాలు యిప్పించమని అడిగినంతలో ఆ ప్రకారము యేభై వర
హాలు యిచ్చినంతలో కొంత పైకము యిక్కడ ఋణాలు తీర్చుకొని కొంత పైకము తీసికొని చిన్న
దాన్ని వెంటబెట్టుకొని పశ్చిమముకొనాటికి పోయి అక్కడ యున్నదాని ప్రయోజనము ప్రతిష్ఠ
గా చేయవలెనని నూరు వరహాలు అక్కడ ఋణము చేసి ప్రయోజనము చేసుకొని ఇల్లాల్ని
వెంటబెట్టుక గ్రామానుకు వచ్చి వ్యవహారము విచారించుకుంటూ వుండగా యింతలో ఆ
యనకు శరీరానుకు బలిష్ఠమైన అశక్తత వచ్చినందున సదరు జ్వాలాపతిగారి దగ్గరకు వచ్చి
చిన్నవానికి అశక్తత కనిపించి నానా ప్రయాసగా వున్నది కేడ తేర్చవలెను చెప్పగా వారు.. అర్థ
వ్యయము చేసి ఔషధాలు యిప్పించినా నిర్వాహము కాకపోయె మునుగనుక తదనంతరము
రాయలవారి... నానావాలు తాను ఉయితనపనియీలింగ, ఆయెను. చిన్నవాడిని వెంటబె
ట్టుక వచ్చి నిర్వాహము చేసుకోవలెనని వుంటే యిటు ఆయెను..... నిర్వాహము లేదు కాబట్టి
నా భాగము అర్ధాంశము మిరాశి నాకు.... వున్నాను. నాకు యీ వజ్రము అన్నము వస్త్ర
ములు యిచ్చి సంరక్షణ చేయవలెనని చెప్పినంతలో లింగన్నను పిలువనంపించి... పెద్దలముఖాం
త్రము చెప్పినంతలో ఆయన చెప్పిన వుత్తరము. ఆమెతో కూ.. యిలా కారణాను అక్కరపనిలేదు
అప్పు ఆస్థిమాకు యేమ.. మాకు నిమిత్తము లేదు... నవున్నకున్నా సరేనని చెప్పి.. గనుక అప్పుడు
1 జ్వాలాపతి ఆమెకు ... పర్యంతము వు ఉడగా తీర్చి ఆమెకు యేవజ్జీవము యేర్పరచి పోష
ణ చేస్తూ వుండి తదనంతరము ఆ.. వ్యగ్రకాలము చేసిన తరువాత నానా వైకుంఠోత్తర క్రియలు
చేయించి తదారభ్య తన.. ళ్ళ.. కుంటాల వారు నాము.. అనుభవిస్తూ వుండి మజూరాలు ధ్రువము
.. చేసుకొన్నానేనా తన.. కూడా... యికుంటూ వుండి తదనంతరము సదరు సురభో

శ్వరస్వామి వారికి ఆగ్నేయ భాగమందు రాచకరణము మూర్తిరాజు అనే ఆయన
గుండ్లకమ్మకు పట్టము కట్టించి.. తెప్పించి దానిక్రింద కాలవము త్రవ్వించి మాన్యము చేయిం
చినాడు. ఇతని తరువాత తుర్కల వీరన్న కుంబాల జ్వాలాపతి ప్రభృతులు గూడా
సదరు మూర్తిరాజుకు... ఈశాన్యము సమీపాననే గుండ్లకమ్మకు చెరువు కట్టించి కాలువ
త్రవ్వించి సదరు గుండ్లకమ్మ నీళ్లు సదరు ప్రాయించిన తప్పెలు వారికుంట వారికి పెట్టి ఆకుంటకింద
వుండే చెలుపటి కొత్త కాల్వక్రింద నుండి చెలుపటి వారి గానో చేయించి సరకారుకు కిఫాయితీ
ఇయ్యేలాగున చేసినారు. తదనంతరము పశ్చిమాన నుంచి కొప్పుల పల్లె కోళ్లవీడు పాటి సదరు
రంగపతి వంశస్థులు పెద జ్వాలాపతి వారి దగ్గర కేపల్లె తమకు యెక్కడనైనా పాలిమేర
లో.. కొంత పొలము ఖండిక మోకిస్తే గ్రామము కట్టి బస్తీ చేసుకుంటామని మనవి చేసికొన్నందున
సదరు కోళ్లవీడి గ్రామానుకు పశ్చిమ భాగమందు సమీపాననే ఖండిక చేసి యిస్తే నందేల
వె..గాడు అనే వాడు అక్కడ యిల్లు కట్టుకువుండగా యింకా కొందరు సంసారులు అక్కడకు
చేరి యిళ్లు కట్టుకున్నందున అది చిన్న గాని పల్లె... జనపాళెము ఆయెను. నంగలవీడు
... అని ...... బస్తీ చేయించి అన్నమ్మ పేరు లాంటి పేర అన్నవల్లి నామధేయము... అక్కర
పల్లె వారి మేరకు వాగాను నైరుతి భాగమందు... కుంబాల జ్వాలాపతి గారి శెలవుమీద
పశ్చిమానను--- చల్లపూర్వము పుల్లలపాడు అనే స్థలమందు గ్రామము కట్టివుండగా
ఆ గ్రామ పశ్చిమ భాగమందు కుంట వుండగా ఆకుంట పేరు ... సదరు గ్రామానుకు పుల్లల
చెరువు అనే నామధేయము కలిగి జనపాళెము ఆయెను. ఈ మజురాలు కొన్ని దినములు కసుబా
వారికి అంతర్భూతము అయిన తదనంతరము పరియాక్రమేణా ముయాగాణా వారి పాళెములు
అయినవి... హుమయూన్ గారి ప్రభుత్వము ఆయెను. యీ ప్రభుత్వములోనే సదరు
గ్రామము పెద జిల్లా వారికి జాగీరు ఆయెను. తదనంతరము గ్రామ మధ్యమందు... శ్రీల్లా

వుండి శికస్తు యువుండగా ఇప్పుడు నాల్గు బురుజుల కిల్లా పెట్టించినారు. పూర్వము నుంచి
మాన్యము గా నడుస్తూ వుండిన కొలగోకేము మాన్యాలు చాలా బలంతో పనుబోవారికి గలు
బాప్పున మొకరరు చేయించినారు. సదరు ప్రభుత్వము వారు వేయించినది శాలివాహన
శకము ౧౬౨౮ సంవత్సరము నాడు వూరికి పశ్చిమము సమీపాననే గుండ్ల కేశవన్నను పశ్చిమం
తుర్కాల వీరభద్రయ్య వేయించిన బంతవనవ, మామిడి బెల్లు వనము వేయించినాడు. సదరు
గ్రామానుకు పశ్చిమము సమీపాననే సదరు వనానుకు దక్షిణ భాగమందు ... నాల వెంకన్న
బంతవనము వేయించినాడు. దీనికి దక్షిణము గ్రామానుకు పశ్చిమము పాలవాది ఎక్కిసెట్టి
వేయించిన బంతవనము. దీనికి దక్షిణ సమీపాననే కొండా వీరయ్య వేయించిన బంతవనము
దీనికి దక్షిణము గ్రామానుకు పశ్చిమము సమీపాననే తాతుకుల రంగయ్య వేయించిన బం
తవనము వకటి. దీనికి పశ్చిమము కుంబాల పెదరామప్ప వేయించిన బంతవనము వకటి.
దీనికి వుత్తరము గ్రామానుకు పశ్చిమము పెదకొల్లపడ్డన తుర్కాళ్ల వీరన్న వేయించిన
బంతవనము గ్రామానుకు వుత్తరము సమీపాననే గుండ్ల... వల్లారెడ్డి వేయించిన బం తవనము.
మామిడి బెల్లు వనము.... ఎనంతయ్య బం వనము వేయించినాడు. గ్రామానుకు యీ...-
ఆనంత వన్న వేయించి బంతవనము గ. ఈ ప్రకారము సదరు... వేయడము అయినది. గ్రా
మానుకు వుత్తరము కుంబాల ఎర్రా.... యర్ర రామేశ్వరుడనే నామధేయము యేర్పరచి
13 నాడు. ఇక్కడనే గ్రామదేవత పోతేరన్నను నిలిపినారు. తుర్కాల మాధవప్ప అనే ఆయన
తరువాత యీ... పోయి ఇక్కడ నుంచి లింగము తెచ్చి మాధవస్వామికి పశ్చిమ సమీపాన...
నానుకే పశ్చిమము శిలా మంటపము కట్టించి శివప్రతిష్ఠ చేసి మల్లేశ్వరుడనే నామ
ధేయము యేర్పరచినాడు. గ్రామానుకు దక్షిణము సమీపాననే పోతేరన్నను ప్రతిష్ఠ
చేయించినారు. ఇక్కడనే గణేశుని నిలిపినందున ఆదిగణేశుని పాదు అని పాడున అయినది-

గ్రామానకు ఆగ్నేయ భాగమందు పాటిమీద బలత గండ్లు విస్తారముగా వున్నందున …
బలత గండ్ల పాడు అని వాడుక ఉయినది. ఈపాళ్లలమందు దూదేకుల వాండ్లు కాపుర్లము వారు
తనేవాడు ఒక్కడు బావి త్రవ్వించి గ్రామము కట్టినందున అది మదారుపల్లె అనే నామధేయము చేతను
బూరా ఉయినది. శాలివాహనశకము 1624 లోను ముజూరా గ్రామము ఉయినది. గ్రామానకు
పూర్వము ఉర్ధక్రోసుమీదను శాలివాహనశకము 1651 లోను ఉనుముల వేటికాపు
యుద్దల నర్సిరెడ్డి అనేవాడు గ్రామము కట్టినందున ఆముజూరా గ్రామానకు నర్సిరెడ్డిపల్లె
నామధేయము కలిగి అదియు బూరా ఉయినది. శాలివాహనశకము 1656 లో పూర్వము
ప్రాసినవక్కల తిప్పమీద తుర్కల మల్లప ఆంజనేయ ప్రతిష్ఠ చేయించినాడు. గ్రామాన…
పూర్వభాగము ఉర్ధక్రోసుమీద ఉంబిషి లింగప్ప అనేవాడు బావిచేసి ఒక్క కుంట
త్రవ్వించినాడు. అది బావికుంట అని నామధేయము ఉయినది. పదరుశకములో గ్రామా
నకు దక్షిణము ఉర్ధక్రోసుమీద ఉనుముల పల్లిమార్గమందు తుర్కల లింగన్న పసు
సంరక్షణార్థము కుంట చేయించినాడు. అది లింగన్నకుంట అనే నామధేయము ఆయెను.
తదనంతరము బహాదరి వారి ప్రభుత్వము ఆయెను. గ్రామానకు దక్షిణము గౌతవరము
మార్గమందు ఉర్ధక్రోసు మీద తుర్కల ఎంకన్న శాలివాహనశకము 1700 లో…
కుంట చేయించి దానికి రెండుమూడు సంవత్సరములు వరిమడి చేయించి… తదనంత్తర…
బంతవనము చేయించినాడు. గ్రామమునకు పశ్చిమము ఉర్ధక్రోసు మీదను… శాలివాహ
నశకము 1704 లోను ఆవుల వ్రాం[illegible]ము …. మిడినల్లు వర్గంవనము చేయించినాడు.
తదనంతరము బహాదరు వారి ప్రభుత్వము పూర్వము మొగలాయీ వారి ప్రభు
త్వము ఆయెను. యీ ప్రభుత్వములో గ్రామానకు పశ్చిమము ఉర్ధక్రోసు మీద
14 … వనము చేయించినాడు. దానికి పడమటి పాక… తుర్కలకు తెలువున్న వనము చేయించినాడు

గ్రామానకు పూర్వము ఉత్తరాన మొదనక్కల తిప్ప క్రింద పెదతలవర్తి రెడ్డి వసంపే యుంటినారు. తుంపి గోవారి ప్రభుత్వము రౌద్రి సంవత్సరము వచ్చినది ఈ ప్రభుత్వము వారు గ్రామానకు పూర్వము ఉత్తరాన మొదట నరసి రెడ్డి పల్లెకు పూర్వము పెదతలవర్తి రెడ్డి వసుసంరక్షణార్థము తుంటు వేయించినది శాలివాహన శకము ౧౭౩౨ అగునేటి ప్రజోత్పత్తి సంవత్సరము ఈ గ్రామము నకు పూర్వము రెడ్లు వెలమ నాయుండ్లు కొరుగనుకే యుం ప్రభుత్వముల్ పచ్చ సాని జగ్గారెడ్డిని మొదలు చేసినారు. ౧౭౧౧ సం॥ దుర్మతి నామ సంవత్సరము వరకు.

గ్రామము లో ఉత్పత్తి ధాన్యాలు — తూనికె ద్రవ్యాలు — వస్త్రాలు.

| | | | |
|---|---|---|---|
| ౧ పచ్చజొన్నలు | ౧౪ గోధుమలు | ౧ పసుపు, | ౧ తెల్లచీరలు |
| ౨ అర్కలు | ౧౫ సజ్జలు | ౨ మెంతులు | ౨ నారభూసా చీరలు |
| ౩ కొర్రలు | ౧౬ బుడమవడ్లు | ౩ వెరుకులు. | ౩ జోరిమా చీరలు |
| ౪ వరిగెలు | ౧౭ ముర్రబుడమవడ్లు | | ౪ సెల్లాలు |
| ౫ రాగులు | ౧౮ మినుములు. | | ౫ పాగాలు |
| ౬ కందులు | | | ౬ ముతక రేకులు |
| ౭ శనగలు | | | ౭ చీరలు |
| ౮ పెసలు | | | ౮ ముఖపురేకు |
| ౯ వులవలు | | | ౯ తలగుడ్డలు |
| ౧౦ ఉనుములు | | | ౧౦ పేయంచు గుడ్డలు. |
| ౧౧ అలసందలు | | | |
| ౧౨ ఆముదాలు | | | |
| ౧౩ నువ్వులు | | | |

16 ఈగ్రామము వారు యినుపయినుకరాళ్లు వేప్ప. ఈగ్రామానకు అష్టదిక్కుల వివరము. తూర్పు కోసుమీద వెల్లికొండ మీదన దివ్యక్షేత్రములు. ఆగ్నేయానకు రెండుకోసులమీద తిమ్మనవీడు బస్తి దక్షిణానకు రెండుకోసులమీద రావర్లకైరులు రెండుకోసులమీద పుల్లలచెరువు పశ్చిమానకు కోసుమీద .... వాయువ్యానకు రెండు [illegible] సులమీద ఆరవీడు వుత్తరానకు పావుకోసుమీద తెల్ల పాయ చెరువు ఈశాన్యానకు కోసు [illegible] యర్రబాలెము. — కరణాల మూలపురుషుడు మల్లిఖార్జునప్ప. యీయనకు కుమారుడు పెదమల్లప్ప యీయనకు కుమారుడు పెదఅంకన్న. ఈయనకు కుమాళ్లు

1 పెద్దవాడు రామన్న  2 చిన్నవాడు మాదన్న. — వీరన్న — లింగన్న

యీయనకు కుమాళ్లు మాధవప్ప; యీయనకు కుమార్డు  రామయ్య — మాదన్న

మల్లప్ప.  లింగన్న సగము పోస్తా.  వీళ్లకు కుమాళ్లు

యీయిద్దరు సగము పోస్తా — యీయనకు కుమార్డు వీరయ్య  1 పెద్దవాడు సుబ్బారాయుడు

ఉభయి సూర్యవంశి సంతతి — యీయనకు కుమార్డు లింగయ్య  2 రెండోవాడు ....

లేనందు 'కుంటాల — యీయనకు కుమాళ్లు  3 మూడోవాడు తిరుమలరాయుడు

వారి హోకలిసినది — 1 పెద్దవాడు వీరభద్రయ్య  4 నాల్గోవాడు మల్లిఖార్జునుడు

యీయనకు సంతతి లేదు — సుబ్బారాయుడికి కుమార్డు

చిన్నవాడు వీరయ్య  కిష్టమ్మ

యీయనకు కుమార్డు మల్లప్ప  తిరుమల రాయుడికి కుమార్డు

యీయనకు కుమాళ్లు పెద్ద  చినకృష్ణమ్మ.

వాడు సుబ్బన్న  మల్లిఖార్జునకు సంతతిలేదు.

యీయనకు కుమాళ్లు  [illegible] పాంపు పోస్తా.

1 రెండోవాడు పెదశేషయ్య
ఆయన కొమారులు
1 రామకవి శ్రీకై
— ఉంకప్ప
రామకవి కి కుమాళ్లు
పెద్దవాడు పొన్నప్ప
చిన్నవాడు శేషప్ప
16 పెదపొన్నప్ప కుమారుడు
సుబ్బారాయుడు
శేషప్పకు సంతతి లేదు.
ఆయన ఉద్యం పోస్తుదారుడు.

—

ఇందుకు పోతిదస్తాలాయిజారా —
పట్టాదాఖలా జగ్గారెడ్డికేరగాం —
...కుంటా నరసప్ప తూర్పున -
సుబ్బారాయుడు, క్రిష్ణప్ప
మాధవరాయుడు. —

మూడోవాడు చిన్నశేషప్ప
ఆయన కుమారుడు మల్లప్ప
ఆయన కొమాళ్లు
వెంకటేశము — నారాయణస్వా..
ఆయిద్దరికి సంతతి లేనందున పొన్నప్ప
నుంచి ... లింగన్నగారికి పోకలిపినది.

—

ముత్యాల వారి వంశ జ్వాలాపతి వంశావళి.
1. ... కుమారుడు 1 నరసయ్య
ప్రభువయిన పాపన్న తమ్ముడు వెంకటరామన్న
కుమారుడు 1 రామయ్య - పోబళపతి కుమాళ్లు
నరసప్ప వకడు. ఆయన కుమాళ్లు 1 శివ
రామయ్య 2 పోబళపతి.
వెంకట నరసమ్మ చిపన్న కుమారుడు వెంకటరామయ్య
పాపన్న కుమాళ్లు నర.. రామన్న, నరసప్ప
రామయ్య కుమారుడు తిమ్మలరాయుడు.
దేవస్థానాల కైంకర్యములు

మాధవస్వామి గారికి పూర్వము యుధిష్ఠిర శకము లో జనమేజయుని తుర్కిళ ఉగ్రహారము నడిపించినాడు. రాయల వారి ప్రభుత్వములో బలపడియుండగా మల్లిఖార్జునప్ప ఉగ్రహారము తెచ్చుకొని వృత్తుపాలు వెలిపించి నడిపిస్తూ వచ్చినాడు. ఉగ్రహా

రము జప్తీ ఐయి ఆయన కరిణీకము మొగ్గుకు వేసినప్పుడు విష్క్రుష నడిపించినది.
సంవత్సరము 1కి ఖటర్లు కొండె రాలు ౧౭౧౫ యీ ప్రకారన రాయలవారి ప్రభుత్వము తో
నడిచినది. గోలకొండ తానాషా వారి తో ఒదే ప్రకారము ఐయి మయాంగో వారి తో నడిచినది
యిశాకుతి తిథులు ౧౫ తిరునాళ్లకు ౪౫ వరుషాబలము ౩౦ (౯౦.) యీ ప్రకారము
నడిచినది. బహాదరు వారి తో యిదే ప్రకారము యినది. మొగలాయి లోను యిదే ప్రకార
ము యినది. కుంఫిణీ తో మొక్కు చేసినది. ౧౮ ౩౹ కి ౨ సా॥ ౧౩ . ౧౨ తిరునాళ్లకు
17 యిచ్చేది. ఇట్లా నడుస్తూ వున్నది. సురభేశ్వరమ్మకు రామయాలు... ప్రభుత్వము...
జప్తీ ఐయినది. గోపాలస్వామి వారి రాయలవారి ప్రభుత్వము తో వలను నిత్యనైవేద్య
దీపారాధనలకు సంవత్సరము 1కి ౧౭.. వరహ మొత్తరుబడి గోలకొండ వారి తో జప్తీ ఐయి
నది. ...... యీ ప్రకారము మొగలాయి పర్యంతరము నడిపించినది. పోలిశ కుంపిణీ
తో యినాము తిన నడుస్తూ వున్నది. సురభేశ్వరస్వామి కి రాయల వారి ప్రభుత్వము తో కొల్ల
వీడు సర్వ అగ్రహారము గా నడిచినది. గోలకొండ వారి ప్రభుత్వము తో అగ్రహారము జప్తీ
చేసి కొంత పొలము మాన్యము యిచ్చి యినాము తిన డిపిస్తూ వుండిరి. ప్రసన్న వెంక
టేశ్వరస్వామి కొన్ని దినములు కొల్లవీడు బండి కె అగ్రహారము నడిచినది. రాయ
వారి ప్రభుత్వము తో కొంత పొలము విష్క్రుష చేసినారు పోలిశ నడుస్తూ వున్నది.
పాప వినాశము తో.. మాన్యము బంగల వీడు అగ్రహారము నడుస్తూ వున్నది. గోలకొం
డ వారి ప్రభుత్వము తో జప్తీ ఐయినది. తెదెల తిమ్మనరసప్ప స్వామి వారికి రాయల వారి
ప్రభుత్వము .. ౧౭ మిటలు .. తేలినది. మయంగో వారి తో జప్తీ ఐయినది. నక్కలతిప్ప
హనుమంత రాయుడికి మయాంగో వారి తో కొంత యినాము యిచ్చినారు. పోలిశ నడు
స్తూ వున్నది. యీ గ్రామము తో తామ్ర శాసనాలు లేవు. శిలాశాసనాలు సదువ్రాయించిన

వాటికన్నా యొక్క నకలు చేస్తే. తా|| ౬ మాహె మె సన ౧౮౧౩ యిసవీ తహశీల్దారు గ్రామమువారు
వ్రాసిన కయిఫీయతు...

—. —. —. —. —

1 కమ్మము తాలూకు పైకి మౌజె మోక్షగుండము గ్రామము శ్రీ ముక్తి శ్రీ మోక్షేశ్వర
స్వామి వారి యొక్క కైఫీయతు సహా. —.
శ్రీశైల పర్వతానుకు ఆగ్నేయభాగమందు నలభై మూడుక్రోశముల మీదను దక్షిణ ప్రాంత
మందు పాతపర్వతము వుండగా ఆపర్వతమునకు ఉత్తరము వుండగా యీపర్వతము
మధ్యమ భాగమందు సమీపాన దేవఘాంతము యైన కోన వకటి స్వయంభువమయిన
లింగము ఒకటి. ఈప్రకారము తగ్గినస్థలము వుండి కొంతకాలము జరిగిన మీదట
జమదగ్ని మహామునీశ్వరుల వారు యీస్థలానుకు వచ్చి యీ తపస్సుకు మహా
యోగ్యతగా వున్నదని తపస్సుకు ఆస్థలమందు ఆరంభము చేసి కొంతకాలము జరిగి
న మీదట అక్కడ స్వయంభువ్యక్తమయిన యీశ్వరుడు ప్రత్యక్షమయి నేను గుహాం
అంతరంగమందు వున్నాను. ప్రపంచానుకు తెలిసే కొరకు తనమూర్తియందు స్థూల
2 మయిన స్వప్నలింగాన్ని ప్రతిష్ఠచేసి ఆలింగానుకు మోక్షేశ్వరుడనే నామధేయము
నిర్ణయము చేసి యీ దేవఘాంతమయిన పుష్కరిణికి మోక్షగుండము అనే
నామధేయము నిర్ధారణ చేసి యీప్రకారము చేసినట్టు ఆయన నీ తపస్సిద్ధిన్ని
మోక్షాన్ని పొందుతువున్నావు అని యీ ప్రకారము ప్రత్యక్షమై వరమిచ్చినందున అదే
ప్రకారము జమదగ్ని మహామునీశ్వరులు వారు లింగాన్ని ప్రతిష్ఠచేసి యీ లింగా
నుకు దేవఘాంతమయిన పుష్కరిణికి సహా మోక్షేశ్వరుడు మోక్షగుండము అని

యీ ప్రకారము ప్రశస్తమాయెను. ఇట్లా కొన్ని దినములు జరిగిన పిదప శ్రీరాముల
వారు రావణాసురుతో లంకలో యుద్ధము చేసి రావణాసురుని సంహారించిరి
గనుక ఆ రావణాసురుడు బ్రహ్మహత్య రూపమయి దృశ్యమవుతూ వున్నందున
ఆ దోష పరిహారార్థమయి భూప్రదక్షిణము చేస్తూ యీ మోక్షేశ్వర మహాస్థలా
నుకు వచ్చి మోక్షగుండమున స్నానము చేసి మోక్షేశ్వరుని దర్శనము చేసినందున
రావణాసురుడు దృశ్యమయి యెదుట నిలిచెను. ఆ స్థలమందు కొన్ని దినములు
నివాసము చేసి వుండగా యింతలో శ్రీరాములవారి తండ్రి అయిన దశరథమహారాజు
గారి ప్రత్యాబ్దీకము వచ్చెగనుక యీ స్థలమందు చేసే నిమిత్తము సంకల్పము చేసి
యీ మోక్షగుండానకు యీశాన్యభాగమందు నూతనముగా ... తీర్థము వుండ
3 వలెనని సంకల్పము చేసి తమ బాణము అక్కడ భూమిలో ప్రయోగము చేసి
నందున ఆ బాణము వల్లను గంగ ఉద్భవము ఆయెను. ఈ గంగకు నామధేయము
రామతీర్థగుండమనే నామధేయము ప్రశస్తమాయెను. ఆ గుండము అగాధము
గా వుంటు వున్నది. అప్పుడు దశరథమహారాజుల వారికి ప్రత్యాబ్దీకము ఆ స్థలమందు చేసి
తదనంతరము సహా పరివారముతో కూడా సంబారానకు ప్రయాణము చేసిరి.
యీ యర్థము శ్రీశైలపురాణములో ప్రశస్తముగా వున్నది. ఈ మోక్షేశ్వర
పర్వతానకు దక్షిణభాగమందు వక క్రోసు పిదప యీ పర్వతమందే భైరవక్షేత్రము
ఈ క్షేత్రానకు వుత్తరభాగమందు పర్వతము మీదను పర్వతము నుంచి రెండు
తాళ్ల ప్రమాణము వుదకము క్రింద గుండములోనికి దూకే చప్పుడు శంఖధ్వనిగా
వినబడుతున్నది గనుకే ఆ గుండము తీర్థానకు శంఖధ్వని అనే నామధేయము
ప్రశస్తమాయెను. ఈ శంఖగుండములో నుంచి తీర్థము ప్రవహించి పశ్చిమ

వాకేనిఆయి పావుక్రోశము అక్కడనుండి నిండు వుత్తరవాకేనిఆయి అయిదుక్రోశాలమీద
గుండికొనదిశాకవేసెను. ఈ మోక్షేశ్వర పర్వతానకు నిండు పశ్చిమాన వకక్రోశము
4 మీద వకపర్వతమధ్యమందు భైరవక్షేత్రము వున్నది. ఆక్షేత్రానకు వుత్తరసమీపమందు
దేవయ్యాంతమయిన దోనవున్నది. యీ మోక్షేశ్వర పర్వతానకు వాయవ్యభాగాన
వకక్రోసుమీద పర్వతమధ్యమందు వ్యాఘ్రేశ్వరుడు అనే దేవస్థానము వున్నది. ఈ
ప్రకారము కొన్నిదినములు జరిగిన మీదట శాలివాహన శకవరుషంబులు ౧౧౦౧ అగు
నేటి వికారినామసంవత్సర కార్తీకశుద్ధ ౧౧ లు గజపతి అయిన శ్రీరామదేవరాయల
వారి ప్రభుత్వము తోను కాశీనుంచి అధ్వర్యు రామచంద్ర జోశ్యులవారు రాజధాని
అయిన అద్దంకి పట్నముతో ప్రవేశించి ప్రభువు దర్శనము అయి వేదశాస్త్ర జ్యోతిషశా
స్త్రములయందు ప్రసంగము చేసినందున ప్రభువు బాలా సంతోషపడి కొన్నిదినములు
రాజధానియందు వుంచుకొని దేశవిచారణా నిమిత్తము శీఘ్రమే ప్రయాణముతో విచారం
బినిశ్చయము చేస్తూ వచ్చి అద్దంకికి నైరుతి భాగమందు ౩ క్రోశాలమీద మోక్షేశ్వ
రుడు అనే దేవస్థానానకు వచ్చి యీ బినప్పుడు యీ రామచంద్రజోస్యులవారు ప్రభువు
వెంబడి వచ్చి వుండి యీ దేవస్థానము మనోరమ్యముగా వున్నది. కాశీరామేశ్వరానకు
బహుమార్గముగా వున్నది. ఈ మార్గముతో యీ... గర్భమైన యువంటి భూమిదానము
5 చేసినట్లు ఆయి ... సరితెంచుకొని గ్రామము కట్టుకొని వుత్తరపాయ్యు అతిథి అభ్యాగతి
పూజచేసుకుంటూ యీ దేవస్థానము యందు శివరాత్రి మొదలు అయిన పూజపుర
స్కారాలు చేసుకుంటూ త్రికాలములయందు తమకు ఆశీర్వచనములు చేసుకుంట్టూ
వున్నాము. అనిమనవి చేసికొన్నంతలో ప్రభువులవారు బాలా సంతోషపడి యీ అగ్రా
భూమి పర్వతాలమందు దానము చేసి తామ్రశాసనముతో అష్టదిక్కులు నిశ్చయము

చేసి తామ్రశాసనము వ్రాసియిచ్చిరి. ఆప్రకారము రామచంద్ర జోస్యుల వారు మెయిత్కేశ్వ
రానికి పన్నముముగా సమీపాన అరణ్యమును నరికించి గ్రామముకట్టించి ఆగ్రామానుకు
మొయిత్కుండము అనే నామధేయము నిర్ధారణ చేసిరి. తదారభ్య వీరియింటి పేరు మెయిత్కు
ండము రామచంద్ర జోస్యులవారు అనిపేరు జనులు వాడుకుంటూ వుండిరి. ఈప్రకా
రము కొన్నిదినములు జరిగిన పిదప విద్యానగర పీఠాధీశ్వరులయిన నరపతి బుక్కదేవరా
యలు హరిహరదేవరాయలు, ప్రౌఢదేవరాయులు, నృసింహదేవరాయలు, అచ్యుతదే
వరాయలు, కృష్ణదేవరాయులు యీమొదలయిన రాయలవారు ప్రభుత్వము చేసి కృష్ణ
రాయలవారు శాలివాహనశకవరుషంబులు ౧౩౮౨ అగునేటి తారణనామసంవత్సర
జ్యేష్ఠ శు ౬ భానువారమునాడు కాలము చేసిరి. తదనంతరము రాయల వంశీకులు
6 వారు కొంత్తకాలము ప్రభుత్వము చేసినప్పుడు యీమొయిత్కుండము గ్రామము అగ్ర
హారీకులు ..స్తూవుండిరి. రామచంద్ర జోస్యులవారు కుమాళ్లు హేమాద్రి జోస్యుల
వారు వీరికుమాళ్లు అక్కల.. జోస్యులవారు వీరికుమాళ్లు సుబ్బా జోస్యులవారు
వీరికుమారులు రామచంద్ర జోస్యులవారు. ఈరామచంద్ర జోస్యులవారికి వయస్సుయుసం
వత్సరములు వారు అయివుండగా విద్యానగరము రాజధాని అయిన కృష్ణదేవరాయలవారి
మేనమామ అయినశ్రీరంగదేవరాయలవారు దేశసంచారము వస్తూవుండగా అప్పుడు రామ
చంద్ర జోస్యులవారు వారిదర్శనమయి పూర్వవృత్తాంతమంతా వారికి మనవిచేసినందున
వారున్ను సర్వ అగ్రహారము పూర్వము ప్రకారము అనుభవించేది అని శలవుయిచ్చిరి గనుక అదే ప్రకార
ము అనుభవించుకుంటూ వుండిరి. వీరికుమాళ్లు హేమాద్రి జోస్యులు వీరికుమాళ్లు అక్కల
జోస్యులు వీరికుమాళ్లు సుబ్బా జోస్యులవారు గ్రామము సర్వమాన్యము అనుభవిస్తూవుండగా
రాయలవారి ప్రభుత్వము పోయి తురుష్కుల ప్రభుత్వము ఆయెను. ఈతురుష్కుల ప్ర

భుత్వము వాని మోక్షగుండము గ్రామమునకు దక్షిణముగా అర్ధక్రోసుమీద పందువమల్లిశెట్టి
7 అనే... శెట్టి శంఖధ్వని నదికి అడ్డముగా కుంట వేయించి... అనే యిష్టదైవమయిన త్రిపురాంతకే
శ్వరుని ప్రీతిగా యీ మోక్షగుండము అగ్రహారీకులు మునహారణ్యాదక ధారాపూర్వకముగాను
శాలివాహనశకవర్షంబులు ౧౫౩౫ అగునేటి ప్రమాదీచనామ సంవత్సర కార్తీకశుద్ధ ౧౫
మిలు యీ పర్వణి పుణ్యకాలమందు యిచ్చిన శిలాశాసనము వ్రాయించి ఆ కుంట కట్టు మధ్యమందు
నిలిపినది ప్రత్యక్షముగా వున్నది.

శ్లోకము:— మోక్షగుండే మహాగ్రామే - శ్రీశైలాహోబలాంతరే
శంఖధ్వనీతి విఖ్యాతాం - నదీముత్తరవాహినీమ్
బద్ధ్వా పద్మాకరం చక్రే మోక్షేశ్వర సమర్పితమ్

అనేటి శిలాశాసనము వ్రాసియున్నది. తదనంతరము తానీషా పాదుషా గారు ప్రభు
త్వము చేస్తూ వుండగా వారి దివానులు అక్కన్న మాదన్నగారులు కామిరాజు చెన్నరాజుని స్పర్పరచేసి
వంత్సరాయి ౭౧౬౦ ౪ సదరు కామిరాజు చెన్నరాజు మోక్షగుండము గ్రామమునకు మొక
రరు చేసిన మాత్రమే కాని సరకారుకు వసూలయినది కాదు. వారి మన్యంతరము వా
వేంకటసాని నడిచెను. ముసల్మానులు అబ్దుల్ హాంచ్ ఖాను కడప్పవారి ప్రభుత్వము చేస్తూ వుండే
8 యిప్పుడు యీ మోక్షగుండ గ్రామమునకు శ్రోత్రియము మొకరరు ఉయి శ్రోత్రియదారు
...సరకారువారి వసూలు ఆయెను. శ్రోత్రియ... అహోబల జ్యోస్యుల వారు మోక్షేశ్వర
స్థానానికి పూర్వభాగమందు కొండ యున్నే వుండగా ఆస్థలము విస్తారము బాయ
వదెనని సరికిస్తూ వుండగా రామబాణోద్భవ తీర్థానకు దక్షిణ భాగమందు కొండ
మునే వారికంగ వున్నది అని యీ యహోబల జ్యోస్యుల వారి స్వప్నమందు యీ మోక్షే
శ్వరుడు ప్రత్యక్షమై చెప్పినంగా... ఆ ప్రకారము పని చేయిస్తూ వుండగా అక్కడ

గంగ వుద్భవమయ్యెను. ఆ యుతరువాత అక్కడ కోనేరు కట్టించి ఆ కోనేటికి మొక్షేశ్వర స్వామి పుష్కరిణి అని నామధేయము అయినది. ఈ పుష్కరిణికి పూర్వభాగమందు ... భోక్ష పుష్కరిణి వున్నది. ఈ మొక్షేశ్వర స్థానముకు సమీపముగా కొండక్రింద వు, మొక్షగుండ గ్రామము తురకల అమాంతరము చేతను చెవరాగ అయివుండగా ఆ చెవరాగ అయిన మొక్షగ్రామానకు వాయువ్యభాగమందు పావుకోశము మీద శంఖుధ్వని నదికి
9 పశ్చిమ భాగానను ... గ్రామము కట్టించి ఆ గ్రామానకు మొక్షగుండమనే నామధేయము నిశ్చయము చేసినారు. ఆ శంఖుధ్వని నదికి పూర్వభాగాన నదిసమీపమందు వనము వేయించి ఆ వనములో కాశీ రామేశ్వరాలకు వచ్చేపొయ్యే మార్గము గనుక చలివేంద్ర పెట్టించే నిమిత్తము రమ్యమైనటువంటి శాల కట్టించి చలివేంద్ర నడిపిస్తున్నారు. ఈ అహోబల జోస్యుల వారి కుమారాళ్లు నరసింహ జోస్యుల వారు యీ వనానకు వుత్తరభాగమందు సమీపాన బాట వెంట ధర్మార్థమై వకకుంట వేయించినారు. ఈ మొక్షగుండ గ్రామానకు సర్కారు వారు చేరాజు మొకరరు చేసి శరాకులు తీసుకుంటూ వున్నందున మొక్షేశ్వరుని శివరాత్రి మొదలైన వుత్సవాలు విశేషించి జరిపేయందుకు సామర్థ్యము లేనందున గ్రామాలయందు గ్రామగ్రామానకు జమేదార్లు అయిన కుంబాల వారు రెడ్డివారు జల్లివారు యింకా మొదలైన వారు వగైరా షానసాలు నిష్కర్ష చేసి దేవునికి సమర్పణ చేస్తూ వున్నందున ఉత్సవాలు చక్కగా నడుస్తూ వుండెను. వీరి కుమాళ్లు పెద్ద తిరుమల జోస్యుల వారు ఉత్సవాలు చక్కగా నడిపించి మొక్షేశ్వర స్థానముకు పశ్చిమ భాగము యీ చలి
10 వేంద్ర సత్రముకు పూర్వభాగమందు చలివేంద్ర సంరక్షణార్థము వకబావి త్రవ్వించి బావికి పేరు వెంకటేశ్వర పుష్కరిణి అనే నామధేయము చేసినారు. యీ మొక్షేశ్వరుని ఆలయము శిథిలమై వుండగా శాలివాహన శకవరుషంబులు [illegible] అగు నేటి

సర్వధారినామ సంవత్సరమున ఆదేవాలయము చక్కజేసి గర్భగృహము అంతరాళగృహం
కట్టించినారు. ముఖమండపము కట్టించవలెనని ప్రయత్నము చేస్తూవుండగా దేశకాలవైపరీత్యము చేత
నిలిచిపోయెను. ఈమోక్షేశ్వరస్థానమందు నాల్గుపుష్కరిణులు కలవు. ఈస్థలమందు తీర్థం
ఎప్పటికిన్ని అవిచ్ఛిన్నముగా వుంటున్నది. తదనంతరము వెంకటాచల జోస్యుల వారు మోక్ష
గుండ గ్రామము శ్రోత్రియము అనుభవిస్తూవుండి కడపనవాబుగారి అమలు ఆఖైరువరకు
శాలివాహనశకవరుషంబులు ౧౭౦౧ అగునేటి వికారినామసంవత్సరమున బహాదరువారు
దేశాలు అన్నికట్టుకొని మయూరాణా అబ్బ్యవే సాంబంభాను వారిని పట్టుకొని పోయినప్పుడున్ను
మోక్షేశ్వరస్వామివారికి నడుస్తూవున్న వర్షాశనాలు గ్రామాలన్ని నిలిచెను. ఇంతలో
వెంకటాచల జోస్యులవారు కాలము చేసిరి. తరువాత అప్పంభొట్లు జోస్యులవారు
శేషం జోస్యుల వారు సుబ్బా జోస్యుల వారు, తిరుమల జోస్యులవారు వీరునల్గురు అన్నద
11 తమ్ములు యీమోక్షగుండ గ్రామము శ్రోత్రియము అనుభవిస్తూవుండి మోక్షేశ్వరపుష్క
రిణికి ఆనుకొని మోక్షేశ్వరస్వామి ఆలయపర్యంతరము రమ్యమైనటువంటి వనము వేసిరి
మోక్షగుండగ్రామానకు ఉత్తరభాగమందు పావుక్రోశము మీద సరకాడు గ్రామము
పండిళ్లపల్లె అనే గ్రామం పాలమాలో నిమ్మనము వర్షాశనములో కుంటు ౧. భూమి ౧ వనము ౧.
దేవాలయము ౧. ఈప్రకారము వేయించి జ్యోతిషగణితశాస్త్రము ప్రకారము పంచాంగము
చేసి సకల దేశాలుకు పంచాంగము పంపిస్తూవున్నారు. మోక్షగుండము వారి పంచాంగ
ము ప్రశస్తముగా వున్నది. బహాదరు ఆమేరు అయి భాగానగరు మొగలాయి ప్రభుత్వము
శాలివాహనశకవరుషంబులు ౧౭౧౨ అగునేటి సాధారణనామసంవత్సరములగాయి
తు, రౌద్రిసంవత్సరము వరకు మోక్షేశ్వరస్వామి ఉత్సవానికి నడుస్తూవుండిన వర్షాశనము
జమేదార్లు కేంబాలవారు రెడ్డివారు జల్లివారు మొదలయినవారు నడిపిస్తూవున్నందువల్ల

విశేషించి వుత్సవాలు నడుపుతూ వుండెను. శాలివాహన శక వరుషంబులు ౧౨౨౭ అగునేటి రౌద్రి సంవత్సరము పాకునాటి గోవారికి ప్రభుత్వము అయినందున జమీందార్లు నడిపిస్తూ వున్న వర్షాశనము నిలిచెను. కుంపిణీ గోయిముల వారి మోక్షగుండ గ్రామానుకు వెల్లకట్టు రు కర్నాలమున ఆలసావేలు లవారు చేసిన తరు.. కాలము శ్రోత్రియ రూకలు సరకారుకు అప్పనం టూ వున్నందున శివరా

12 త్రి మొదలైన వుత్సవాలు విశేషించి నడిపేటందుకు ఖర్చులకు చాలక పోయినందున యీ శ్రోత్రియదార్లు దేశము లో సంపాదన తేసుకొని శివరాత్రి మొదలైన వుత్సవాలు స్వల్పముగా నడిపిస్తున్నారు. శాలివాహన శక వరుషంబులు ౧౨౩౮ అగునేటి ఆంగీరస నామ సంవత్సర పాల్గుణ మాసము వరకు మోక్షగుండ శ్రోత్రియందార్లు అప్పాజోస్యుల వారు శేషప్పజోస్యుల వారు సుబ్బాజోస్యుల వారు యీ ముగ్గురు అన్నదమ్ములు హాజరుగా వున్నారు. సదరు ముగ్గురు ఆసాములు పూర్వము నడిచిన వృత్తాంతము యావత్తు పెద్దలు చెప్పుతూ వున్న ప్రకారము మాల పురుషులు మొదలుకుని యీ పర్యంతరము కైఫియత్తు వ్రాయించినారు గనుక ఆ ప్రకారము వ్రాసినది యీ శ్రోత్రియదార్ల వద్ద ప్రాచీనమైన తామ్ర శాసనాలు మొదలైనవి యేమిన్ని లేవు. ఈ మోక్షగుండము లో జొన్నపంట విస్తారముగా అవుతూ వున్నది. నీళ్లు మంచి నీళ్లు. వడ్లు స్వల్పముగా పండుతూ వున్నది. ఈ మోక్షగుండానికి అష్టదిక్కుల వివరము.

1 ఇంద్ర దిక్కుకు కోసు మేర కొండ మీద తూములగుంట తూర్పు హద్దు.

2 ఆగ్నేయ దిక్కుకు కోసు మేర నుంచి తిర్నాలయ శల వెంబడి పోగా వంకలశాల దక్షిణాపు వద్దు హద్దు.

3 యమ దిక్కుకు కోసు మేర కొండ దిగి పరమాణికి రాగానే పాలము పాయర్ర మద్దులహద్దు.

౪ నైరుతి దిక్కుకు కోసుమీద నెలపాలవు రాసుంచి పడమటికి కొండకు యెక్కగా వుంత
మూడి శిలగాను బండశిలనడుమ మేరె హద్దు.

౫ వరుణ దిక్కుకు క్రోసుమీద యెడ్లబోడిపాయ పడమటి వద్ద హద్దు.

౬ వాయువ్య దిక్కుకు పరక కోసుమీద వ్యాఘ్ర మల్లేశ్వరునికి క్షేత్రాన భాగాన వున్న వుంత
మూడి నెత్తం పైన వున్న మేరె హద్దు.

౭ కుబేర దిక్కుకు ఆమడ కోసుమీద పడమటినుంచి నెలపాలవు పాని కిరాగాను వవ్వలు
వాగు హద్దు.

౮ ఈశాన్య దిక్కుకు ఒక్క క్రోసుమీద నెలపాలవు పోవున్న వవ్వలు వాగు వెంబడి తూర్పు
కొండ యెక్కగా బిల్ల మూడి శిల నెత్తము ఉత్తరపు వద్ద హద్దు.

యీ ప్రకారము మోక్షగుండ గ్రామానకు అష్ట దిక్కులు హద్దులు.

14 తారీఖు సం॥ ౧౭ మహా మార్చి సనే ౧౮౧౩ ... శాలివాహన శకవరుషంబులు ౧౭౩౪
ఆగునేటి అంగీరస నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ ౧౪ సోమవారము యీ రోజున
మోక్షగుండము గ్రామము ~~ము~~ ము కామము లో వ్రాసిన కైఫీయత్తు. వ్రాసినది ఆనందరావు
గుమాస్తాయి లాకె కర్నల్ కాలిన్ మకంజీ సాహెబు సరవియర జనరాలగారి గుమాస్తా
వ్రాసినది.

కేసుబాబది పోలు గ్రామము కైఫియ్యత్తు.

1 కేసుబాబది పోలు గ్రామము పూర్వము కైఫీయత్తు యేమంటే నగరానకు యీశా
న్య భాగమందు రెండుపరుగుల మీదను పాతకేసుముద్రోవను గుర్రం బద్దశాలను వెలు
కొండ వృత్తపన్నమయిన కొండ వంక యీ వంక్కకు తూర్పు పరుగు వున్నర

పడమనుంచి వెళ్లి వంకవచ్చి శిద్ధవటము చెరువు పారి నిల్చి ఆ చెరువు అలుగునుంచి వెళ్లి దక్షిణానకు
పోయి వచ్చినది. నాలుగు కోసుల పర్యంతరము వచ్చి యిక్కడనుంచి యిందు పశ్చిమము మూడు
కోసు ఆవల పడమట సగిలేరులో సంగమము అవుచున్నది. ఇదిగాక యీ వంకలో తూర్పు ఆరు పరుగుల మీద
కొండనుంచి శెలవంకలు వచ్చి యీ వంకలో కలుస్తూ వున్నందున యీ వంకకు తోగేరు అని
